

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 15 అక్టోబర్ 2022 పేజీలు : 04


# హిందూపురాన్ని చుట్టుముట్టిన వరదలు





క్రేన్ సాయంతో లారీని బయటకు తీస్తున్న దృశ్యం , వరదలో చిక్కుకున్న అంబులెన్స్ , తెగిన పెన్నానది వంతెన

- పెన్నానది ఉధృతికి కొట్టుకుపోయిన వంతెన
- పలు గ్రామాలకు రాకపోకలు బంద్
- వరదలో చిక్కుకున్న అంబులెన్స్, లారీ
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన

**హిందూపురం టౌన్, అక్టోబర్ 14 ప్రభాతవార్త**

కర్నాటక రాష్ట్రం ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలు కురుస్తుండడంతో హిందూపురంకు వరదలు చుట్టుముట్టాయి. కర్నాటక నుండి 2 వేల క్యూసెక్కుల నీరు హిందూపురం ప్రాంతానికి చేరుతోందని ఇరిగేష్ అధికారులు తెలిపారు. పట్టణంలోని లేపాక్షి, హిందూపురం మార్గంలో శ్రీకంఠపురం, పూలకుంట వద్ద వరదనీరు ఎక్కువగా ప్రవహిస్తుండడంతో రాకపోకలు పూర్తిగా బందయ్యాయి. హిందూపురం నుండి పెనుకొండ మార్గంలో చౌడేశ్వరికాలనీ, ఎంపిడిఒ కార్యాలయం, కొట్నూరు వన్నమ్మ ఆలయం వద్ద నీరు అధికంగా ప్రవహిస్తుండడంతో ఆ మార్గంలో కూడా రాకపోకలను అధికారులు మూసివేశారు. హిందూపురం నుండి పెనుకొండ, లేపాక్షి, చిలమత్తూరు, ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే ప్రస్తుతం వున్న పరిగి మార్గంలోని పెన్నానది వంతెనపై వెళ్లాల్సి వస్తోంది. అయితే పెన్నానదిలో నీటి ఉధృతి పెరుగుతోంది. ఇప్పటికే బ్రిడ్జ్ అంచుల్లో నీరు ప్రవహిస్తోంది. నీటి ప్రవాహం పెరిగితే ఈ మార్గంలో కూడా రాకపోకలు నిలిచిపోయే అవకాశం వుంది. వరదనీటి ప్రవాహం దాటే క్రమంలో




వంతెనను పరిశీలిస్తున్న కమీషనర్, చైర్‌పర్సన్

ఎంపిడిఒ కార్యాలయం వద్ద లారీ, అంబులెన్స్ వరదలో ఇరుక్కుపోయాయి. దీంతో అధికారులు జెసిబి, క్రేన్ సాయంతో వాహనాలను బయటకు తీశారు. అదేవిధంగా వరద ఉధృతికి పోచనపల్లి పెన్నానది వంతెన కొట్టుకపోయింది. వంతెన తెగిపోవడంతో అటువైపు వున్న దాదాపు 12 గ్రామాలకు రాకపోకలు పూర్తిగా బందయ్యాయి. గతంలో కురిసిన భారీ వర్షాలకు వంతెన దెబ్బతినింది. దెబ్బతిన్న వంతెనను జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్, అప్పటి సబ్ కలెక్టర్ నవీన్‌కుమార్‌లు పరిశీలించి మరమ్మతులకు ఆదేశించారు. ఈ క్రమంలోనే మరోమారు వరదలు రావడంతో బ్రిడ్జ్ పూర్తిగా తెగిపోయింది. బ్రిడ్జి తెగిపోవడంతో హిందూపురం మున్సిపల్‌కమీషనర్ వెంకటేశ్వరరావు, చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్ బలరామిరెడ్డిలు బ్రిడ్జిని పరిశీలించారు. ఈ సందర్భంగా బలరామిరెడ్డి మాట్లాడుతూ బ్రిడ్జి తెగిపోవడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు స్పందించి బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటి ప్రవాహం పెరిగే అవకాశం వున్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా వుండాలన్నారు. స్థానిక ఎంజిఎంలో ఏర్పాటు చేసిన పునరావాసానికి లోతట్టు ప్రజలు వెళ్లాలన్నారు. హిందూపురం నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు శాసనకోట, సింగిరెడ్డిపల్లి మీదుగా వెళ్లవచ్చున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వెళ్లాల్సి వస్తే మున్సిపల్ అధికారులకు సమాచారం అందించి జెసిబి సాయంతో వరద దాటించే ఏర్పాటు చేస్తామని కమీషనర్ తెలిపారు. వరద ప్రవహించే ప్రాంతాలకు ప్రజలు, చిన్నపిల్లలు వెళ్లకుండా వుండాలని ఆయన సూచించారు.

# జలదిగ్భంధంలో బుక్కపట్నం

- స్థంభించిన రాకపోకలు..తెప్పల్లో తల్లిదండ్రుల వద్దకు పిల్లలు...
- అత్యవసర వైద్యం అందాలంటే అగమ్యగోచరమే...!
- ప్రభుత్వాలు మారాయేకానీ... సరైన వంతనెలు మాత్రం నిర్మించలేకపోయారు



పుట్టపర్తికి వెళ్ళే రహదారిపై వంతెన పై నుండి ఉధృతంగా ప్రవహిస్తున్న నీరు దృశ్యం



కొత్తచెరువు వైపు నుండి వంతెనపై నీరు పారుతుండడంతోరాకపోకలకు నిలిచిన దృశ్యం

**బుక్కపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

చిత్రావతి నది ఉధృతమవడంతో మండల కేంద్రమైన బుక్కపట్నం జలదిగ్భంధంలో చిక్కుకుంది. బుక్కపట్నంనకు ప్రధాన మార్గాలైన కొత్తచెరువు, పుట్టపర్తి వైపుల నుండి వచ్చే రహదారులలో కేవలం నాలుగు అడుగుల మేర వంతెనలు ఉండడంతో నీటి ఉధృతికి రాకపోకలు స్థంభించాయి. ఉదయమే బుక్కపట్నం నుండి పుట్టపర్తి, కొత్తచెరువు, ధర్మవరం, అనంతపురం తదితర ప్రాంతాలకు వెళ్ళిన విద్యార్థులు, ఉద్యోగస్తులు, ప్రజలు తిరిగి సాయంత్రంలోపల బుక్కపట్నం చేరుకోవడానికి సాధ్యంకాకపోవడంతో ఎక్కడి వారు అక్కడే నిలిచిపోవాల్సిన దుస్థితి నెలకొంది. ముఖ్యంగా స్వగ్రామాలకు చేరుకోలేని వారు కొత్తచెరువు, పుట్టపర్తి ప్రాంతాలలో వారి బంధువుల ఇళ్ళ వద్దకు చేరుకొని బసచేయాల్సిన దుస్థితి నెలకొంది. కాగా, పాఠశాలలకంటూ వెళ్ళిన చిన్నారులు గురించి తల్లి దండ్రుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. కొంత మంది తల్లిదండ్రులు సాహసించి కొత్తచెరువమ్మ గుడి వద్ద నుండి చెరువు నీటిలో తెప్పల ద్వారా తమ పిల్లలను బుక్కపట్నంకు తీసుకురావడం గమనార్హం. గత సంవత్సరం కూడా ఇదే విధంగా చిత్రావతి నది పరవళ్ళు ఎత్తడంతో మూడురోజుల పాటు బుక్కపట్నంకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ముఖ్యంగా అత్యవసర పరిస్థితులు ఎదురై వైద్యచికిత్సలు అవసరమైతే ఎటువెళ్ళాల్లో తెలియక అగమ్యగోచర స్థితిలో బుక్కపట్నం ప్రజలు బిక్కుబిక్కు మంటున్నారు. అలాగే బుక్కపట్నం మండలంలోని బుచ్చయ్యగారిపల్లి, జానకంపల్లి గ్రామాలలో పాఠశాలలకు వెళ్ళిన విద్యార్థులు, ఉపాధ్యాయులు కూడా అక్కడే చిక్కుకొని అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా బుక్కపట్నం ప్రజలు ప్రధానంగా కొత్తచెరువు వద్ద మరియు పుట్టపర్తి వెళ్ళే రహదారిలో ఉన్న వంతెనల ద్వారానే రాకపోకలు సాగించాల్సి ఉంటుంది. అయితే ఈ వంతెనలు తగినంత ఎత్తులో లేకపోవడం ఇప్పుడు బుక్కపట్నం ప్రజలకు శాపంగా పరిణమించింది.

**పట్టించుకోనిపాలకులు....** ఇప్పటి వరకు ఎంతో మంది పాలకులు మారినా, ప్రభుత్వాలు మారినా బుక్కపట్నం అభివృద్ధి గురించి మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు. ఓ మోస్తారు మరువలు పారినా రాకపోకలు స్థంభించే దుస్థితి నెలకొంది. కొత్తచెరువు వైపు, ముదిగుబ్బ/పుట్టపర్తి వైపు వెళ్ళే రహదారులపై ఉన్న వంతెనలు కేవలం నాలుగు అడుగుల మేర ఎత్తు మాత్రమే ఉండడంతో ఎప్పుడు చెరువుమరువ పారినా తీవ్ర ఇబ్బందులు తప్పడంలేదు. గతంలో బుక్కపట్నం వైపు ఉన్న ఓ వంతెన పూర్తీగా వదరల్లో కొట్టుకుపోయింది. తిరిగి అదే స్థానంలో కొత్త వంతెన నిర్మించినా ఆ వంతెన కూడా కేవలం మూడు అడుగుల ఎత్తులోనే కట్టడంతో ఆ వంతెన నిర్మించినా ప్రయోజనం లేకుండాపోయింది. ఈ విషయమై ఎంత మంది పాలకులకు మొర పెట్టుకున్నా ఫలితం లేకుండాపోయిందని మండల కేంద్రంలోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్ళు తెరచి తమ ఇబ్బందులను తొలగించడానికి ఇరువైపుల ఎత్తైన వంతెనలు నిర్మించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని బుక్కపట్నం ప్రజలు కోరుకుంటున్నారు.

# శ్రీసత్యసాయి జిల్లాలో భారీ వర్షాలు

## - అనంతలో తగ్గుముఖం పట్టిన వర్షాలు





వరద ఉధృతితో పొంగిపోర్లుతున్న నదుల దృశ్యాలు

**అనంతపురం, అక్టోబర్ 14, ప్రభాతవార్త బ్యూరో:**

శ్రీసత్యసాయి జిల్లాకు ఎగువ భాగంలో ఉన్న కర్ణాటకలో భారీ వర్షాలు పడ్డాయి. ఇదే సమయంలో శ్రీసత్యసాయి జిల్లాలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల శుక్రవారం నదులు, వంకలు, వాగులుప్పొంగి ప్రవహించాయి. శుక్రవారం రోజు శ్రీసత్యసాయి జిల్లాలోని పెన్నా, జయమంగళ, చిత్రావతి నదులు పొంగిప్రవహించాయి. ప్రజల రాకపోకలకు ఇక్కట్లు ఎదురయ్యాయి. గురువారం రాత్రి తలపులలో 80, హిందూపురం 80, నల్లమాడలో 67, గోరంట్లలో 64, చిలమత్తూరులో 59, లేపాక్షిలో 54 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. అదే విధంగా కదిరిలో 36, అమడగూరులో 28, మడకశిరలో 27, ఓడి చెరువులో 24, పరిగిలో 19, అమరాపురంలో 19, రోళ్ళ, ఎన్‌పికుంటలో 17 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. ఈ వర్షంతో పుట్టపర్తి వద్ద చిత్రావతి పొంగి ప్రవహించింది. బుక్కపట్నం మండల కేంద్రంలో జనజీవనం స్థంభించిపోయింది. అలాగే గోరంట్ల మండలంలోని ఈదుల వంక ఉధృతంగా ప్రవహించడంతో ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు వంకమధ్యలో ఇరుక్కుపోయింది. బస్సులోని ప్రయాణికులను తాళ్ళ ద్వారా బయటకు తీసుకువచ్చారు. అదే విధంగా హిందూపురం వద్ద నదులు ఉప్పొంగి ప్రవహించడంతో ఒక లారీ, ఆంబులెన్స్ నది మధ్యలో ఇరుక్కుపోయాయి. ఈ విధంగా శ్రీసత్యసాయి జిల్లాలో వరద ఉధృతి జనాన్ని అష్టకష్టాల పాలు చేసింది.

**వర్షం తగ్గింది... బురద మిగిలింది...**

అనంతపురం జిల్లాలో గత మూడు నాలుగురోజులుగా భారీ వర్షాల వల్ల అనంతపురం జిల్లా కేంద్రం శివారు కాలనీల ప్రజలు అనేక ఇక్కట్లకు గురయ్యారు. శివారు కాలనీల్లో వరద ఉధృతి ఎక్కువై పునరావాస కేంద్రాలకు తరలివెళ్ళారు. గురువారం రాత్రి, శుక్రవారం పగలు అనంతపురం జిల్లాలో ముఖ్యంగా అనంతపురం మిగతా 3 లో

# గోరంట్ల, పుట్టపర్తి, కొత్తచెరువు, హిందూపురం ప్రాంతాల్లో హై అలర్ట్

- చిత్రావతి నది ఉధృతంగా ప్రవహిస్తున్నందునే - పునరావాస, సహాయక చర్యలు చేపట్టాలి



చిత్రావతి నదిని పరిశీలిస్తున్న అధికారులు

**గోరంట్ల, అక్టోబర్ 14 ప్రభాతవార్త**

ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల్లో భారీగా కురుస్తున్న వర్షాలకు కర్ణాటక ప్రాంతం నుంచి సరుగోడు డ్యాంతోపాటు ఇతర చెరువులు, కొండలు, కుంటలు నుంచి మరువ నీరు భారీగా చేరుతుండటంతో చిత్రావతి, పెన్నా నదులు వరద నీటి ఉగ్రరూపం దాలుస్తున్నాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు శ్రీ సత్యసాయి జిల్లాలో హిందూపురం,కదిరి, గోరంట్ల, చిలమత్తూరు తదితర ప్రాంతాలకు వాహనాల రాకపోకలను నిలిపివేయడం జరిగిందని, కొట్నూరు చెరువు నుంచి భారీ ఎత్తున మరువ పారుతుండటంతో వాహనాలు రాకపోకలను పూర్తిగా నిలిపివేసి పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రయాణికులకు సహాయక చర్యలు, భోజన సౌకర్యాలను కల్పిస్తున్నారని, కర్ణాటక ప్రాంతం నుంచి వరద నీరు భారీగా చేరుతుండటంతో చెరువులు, ఏరులు నిండుకుండలా పారుతున్నాయని ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల్లో ఇరిగేషన్ అధికారులు కూడా హెచ్చరికలు జారీ చేశారు. ఇంకా మరింత వరద నీరు పెరిగే అవకాశం ఉందని ఎవరు కూడా నది పరివాహకప్రాంతాలు, చెరువులు, కుంటల వద్దకు వెళ్లరాదని జిల్లా పోలీసులు, రెవెన్యూ అధికారులు అప్రమత్తమై ఎక్కడికక్కడ వాహనాలు నిలిపివేయాలని, ప్రజలు కూడా అప్రమత్తమై ఉండాలని గోరంట్ల ప్రాంతంలోని చిత్రావతి నది భారీగా ప్రవహిస్తుండటంతో చుట్టుపక్కల ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు రంగనాయకులు, సిఐ సుబ్బరాయుడు, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ పాటూరు శంకర్‌రెడ్డి, సర్పంచు సరోజా నాగేనాయక్, ఎంపిపి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# జోడోకు జనం జోహార్లు

- స్వాగతం పలికిన నాయకులు
- పాదయాత్రలో జనసంద్రం
- అనంతలో 13 కిలోమీటర్లు
- బారీ పోలీసు బందోబస్తు
- 20 వేలకుపైగా జనం



రాహుల్‌గాంధీతో పాటు పాదయాత్రలో సైలజానాథ్

**డి.హిరేహాళ్ అక్టోబరు 14 ప్రభాతవార్త**

జాతీయ రైతు సేవా విభాగం అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు, కాంగ్రెస్‌పార్టీ ప్రధాన నాయకులు రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర ఆంధ్రప్రదేశ్‌కు రేరింది. కేరళ, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలు దాటుకుని శుక్రవారం ఉదయం పది గంటలకు కర్నాటక చిత్రదుర్గం రాంపురలో 7గంటలకు బయలుదేరి 10 గంటలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లా డి.హిరేహాళ్ మండలంలోని సరిహద్దు గ్రామాలు లింగమనహళ్ళి, జాజరకల్లు టోల్‌ప్లాజావద్దకు చేరుకుంది. ఈ పాదయాత్రలో 20 వేల మందికిపైగా జనం తరలివచ్చి రాహుల్ భారత్ జోడో పాదయాత్రకు జనం జోహార్లు పలుకుతూ జేజేలు పలికారు. అనంతపురం జిల్లా డి.హిరేహాళ్ మీదుగా కర్నాటక బళ్ళారి జిల్లా సరిహద్దు దాకా 13 కిలోమీటర్ల మేరా భారత్ జోడో పాదయాత్ర సాగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఎంపీ కేవీపీ రామచంద్రరావు, ఏపీసీసీ అధ్యక్షులు సైలజానాథ్, రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంటు నర్రెడ్డి తులిసిరెడ్డి, మాజీ ఏపీపీసీసీ అధ్యక్షులు, మాజీ మంత్రి రఘువీరారెడ్డిలు రాహుల్‌గాంధీకి స్వాగతంపలికారు. అనంతరం 1.8కిలోమీటర్లు రాహుల్‌గాంధీ కారులో డి.హిరేహాళ్ సమీపంలోని విశ్రాంతి స్థలంకు చేరుకోగా నాయకులు పాదయాత్రచేస్తూ విశ్రాంతి స్థలంకు చేరుకున్నారు. విశ్రాంతి అనంతరం జోడో పాదయాత్ర తిరిగి 4.45 గంటలకు బయలుదేరి డి.హిరేహాళ్, ఓబుళాపురం మీదుగా 18.30 గంటలకు కర్నాటక బళ్ళారి జిల్లా సరిహద్దు గ్రామం హులుకుందికి చేరుకుని అక్కడినుండి 5.4 కిలోమీటర్లు వాహనంలో బయలుదేరి విశ్రాంతి ప్రాంతం వీరభద్రస్వామి మఠం వద్దకు చేరుకున్నారు. భారత్ జోడో పాదయాత్రకు కర్నాటక ప్రాంతాలు పావగడ, నాయకనహట్టి, జగలూరు, ఎలిబుర్గి, బెలగావి, గదగ్, హుబ్బళ్ళి, హొసపేట్, గంగావతి, దార్వాడా తదితర ప్రాంతాల నుంచి జనం ఈ పాదయాత్రలో పాల్గొనడంతో దాదాపు 8కిలోమీటర్లు జనసంద్రమైంది. ఇది తిలకించేందుకు విచ్చేసిన జనం కాంగ్రెస్‌కు కర్నాటక, తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాల్లో పూర్వవైభవం రానుందని చర్చించుకున్నారు. అనంతపురం ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి ఆధ్వర్యంలో అనంతపురం, పుట్టపర్తి జిల్లా పోలీసులు అనంతపురం జిల్లా దాటేవరకు బారీబందోబస్తు నిర్వహించారు. గురువారం నుండి శుక్రవారం సాయంకాలం దాకా డి.హిరేహాళ్ మండల పరిధిలోని 13 కిలోమీటర్లు మేర పోలీసులతో నిండిపోయింది. ఈ పాదయాత్రలో రహుల్‌గాంధీ చాలా ఉత్సాహంగా నస్తుండగా ఆయతో పాటు పాల్గొన్న జనం, అభిమానులు, కాంగ్రెస్ నాయకుల్లో మాంచి జోష్ సంతరించుకుంది. కర్నాటకాకు చెందిన పలువురు నాయకులు పోటీపడి ఈ పాదయాత్రలో పాల్గొన్నారు.




ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ నాయకులతో రాహుల్ , పాదయాత్రలో జనసందోహం

# వైకాపాలో పెరుగుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఆశావహులు..!









మాజీ ఎమ్మెల్యే సుధాకర్ , పద్మావతి , న్యాయవాది అశ్వత్త నారాయణ , ఆర్‌విజిఎం.ప్రసాద్, న్యాయవాది గోపి, సీనియర్ నాయకుడు వెంకటస్వామి, వైకాపా సీనియర్ నాయకుడు బాలకృష్ణ,

**మడకశిర టౌన్, అక్టోబర్ 14 ప్రభాతవార్త**

మడకశిర నియోజకవర్గంలో వైకాపా పార్టీలో ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్న వ్యక్తులు రోజురోజుకు పెరుగుతున్నారు. ఈ నేపథ్యంలోనే అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్న వారు స్థానిక నేతలతో తాము పోటీ చేయడానికి మీరు సహకరించాలని నియోజకవర్గంలో ఉన్నటువంటి నేతలతో మమేకమవుతున్నారు. మరోవైపు అమరావతికి సైతం వెళ్లి రాష్ట్ర నేతల మద్దతును కూడగట్టుకోవడానికి తమ శాయాశక్తుల ప్రయత్నిస్తున్నారు. మరోవైపు స్థానిక నేతలు పోటీకి ప్రయత్నిస్తుంటే ఈ నియోజకవర్గ రిజర్వుడు కావడంతో బయటి వ్యక్తులు సైతం ముఖ్యంగా పదవి విరమణ పొందిన ఉద్యోగుల నుంచి వ్యాపారుల వరకు ఈ నియోజకవర్గం మీద ఎక్కువగా మక్కువ చూపిస్తున్నారు. మరోవైపు రియల్ ఎస్టేట్ వ్యాపారులు సైతం బెంగుళూరు నుంచి ఈ ప్రాంతానికి తరలివచ్చి అభ్యరి_త్వాన్ని ఆశిస్తుండడం విశేషం.ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే రాజకీయ పదకేళిలో అందళం ఎక్కిస్తాయన్న అత్యుత్సాహంతో అధికార పార్టీలో ఆశావహులు మరింత అధికంగా ఉంటున్నారు. ఇప్పటికే మడకశిర నియోజకవర్గంలో ఔత్సాహికులు కీలక నేతల వద్ద తమకు టికెట్టు కేటాయింపు చేసేలా తమకు ప్రతిపాదించి బలపరచాలని ఆరాటపడుతుండడం నిత్యకృత్యంగా మారింది. ముఖ్యంగా ఈ ప్రాంతంలో ప్రాతినిధ్యం వహిస్తున్న శాసనసభ్యుడు డాక్టర్ తిప్పేస్వామి నేతల మధ్య సఖ్యతను విడదీస్తూ తన సంఖ్య బలాన్ని పెంచుకుటూ పోతేనే తన సామాజిక వర్గానికి పెద్ద పీట వేస్తూ ఇతర సామాజిక వర్గాలను అణగదొక్కుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కానీ మొత్తం మీద ఆ సామాజిక వర్గానికి చెందిన వారే ఇతన్ని విభేదిస్తూ పోటీకి సిద్దం కావడం కొసమెరుపు. గతంలో తాను పోటీ చేసేది ఇదే చివరిస్తారి అని పేర్కొన్న నేపథ్యంలో ఆశావహులు ఒకరొకరుగా ముందుకు వస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో వారసులకు అవకాశం లేదని పేర్కొన్న నేపథ్యంలో చాలా మంది పోటీ చేడయానికి ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుత శాసనసభ్యుడు డా.తిప్పేస్వామి తనకు టికెట్ తప్పకుండా వస్తుందని పేర్కొంటున్నప్పటికీ పరిస్థితులు అనుకూలించక పోతే మరోవైపు తనయుడికి టికెట్ ఇప్పించాలని కూడా ప్రయత్నిస్తున్నట్లు తెలియవచ్చింది. ఇది ఇలా ఉండగా గతంలో టికెట్ ఆశించి భంగపడ్డ ఓ ప్రభుత్వ ఉద్యోగిని మడకశిర వాసి పద్మావతమ్మ సహితం నియోజకవర్గంలో కలియ తిరుగుతూ వైకాపా నాయకులు, కార్యకర్తలతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూనే ఉంది. అధిష్టానంలో సైతం ఈమెకు మంచి పట్టు ఉన్న నేపథ్యంలో ఈమెను సంగీత నృత్య అకాడమీ చైర్మన్‌గా ఎంపికైనప్పటికీ స్థానిక నేతలు కొందరు అప్పట్లో అడ్డు తగలడంతో చివరి నిమిషంలో చేజారిపోయింది. అయినా ఆమె స్థానిక నేతల నుంచి మద్దతు పొందుతూనే అధిష్టానం వద్ద టికెట్ సాధించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు వారి అనుచరులు పేర్కొంటున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీకి చెందిన హారే సముద్రం గ్రామ వాసి న్యాయవాది అశ్వత్‌నారాయణ సైతం వైసిపీ టికెట్ ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. ఇతను గతంలో కాంగ్రెస్ పార్టీ తరువున పోటీ చేసి నియోజకవర్గ ప్రజలతో సంబంధాలు కలిగి ఉండడమే కాకుండా న్యాయ వాద వృత్తిలో ప్రస్తుతం పని చేస్తూనే వైసీపీ నేతలతో సత్ సంబంధాలు కలిగి ఉండడం మరోవైపు సీనియర్ నేత మాజీ పిసిసి అధ్యక్షులు, మాజీ మంత్రి రఘురవీరారెడ్డి ఆశీస్సులు సైతం ఈ అభ్యర్థికి దక్కుతాయన్న నేపథ్యంలో తీవ్ర స్థాయిలో ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. అంతేకాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా వైసీపీ నేతలతో కలిసి తన పోటీకి సుముఖత వ్యక్తం చేస్తూనే టికెట్ ఆశించడానికి అధిష్టానంతో సైతం ఒప్పించి ఇప్పించాలని ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో పోటీ చేసి ఓడిపోయిన నేపథ్యంలో నాటి నుంచే నియోజకవర్గంలో కలియ తిరుగుతూ నేతలు కార్యకర్తలతో సంబంధాలు కొనసాగిస్తూ అధికార పార్ట అధిష్టానం నేతలను సైతం ప్రసన్నం చేసుకుంటున్నట్లు తెలియవచ్చంది. మరోవైపుమాజీ శాసనసభ్యుడు సుధాకర్ సైతం అతని అనుచరుల ద్వారా టికెట్ సాధించాలని ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే వీరిద్దరికీ రఘువీరా గ్రీన్ సిగ్నల్ ఇస్తే తప్ప మీరు పార్టీ మారే అవకాశాలు తక్కువగా కినిస్తున్నాయి. అందులోనూ ఆరోగ్య రీత్యా సుధాకర్ సుముఖత వ్యక్తం చేయడంలో వెనుకంజ వేస్తున్నట్లు సిన్నహితులు మిగతా 4 లో




## 16న ఒంటరి తపస్వి పుస్తకావిష్కరణ

అనంతపురం, అక్టోబర్ 14 ప్రభాతవార్త బ్యూరో

అనంత సాహితీ ప్రస్థానం ట్రస్టు చైర్మన్, సాహిత్య పరుడు గంగిరెడ్డి అశ్వర్థరెడ్డి తొలికవితా సంపుటి ఒంటరి తపస్వి పుస్తకావిష్కరణ సభ ఈ నెల 16న జరగనుంది. ట్రస్టు ప్రధాన కార్యదర్శి, శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరి సర్వోత్తమనాయుడు అధ్యక్షతన, స్థానిక ఐఎంఎ హాల్‌లో ఆదివారం ఉదయం 10 గంటలకు కవి అశ్వర్థరెడ్డి తండ్రి ప్రముఖ సంఘసేవకుడు జిపి నారాయణరెడ్డి పుస్తకావిష్కరణ చేస్తారు. సభకు ముఖ్య అతిథిగా ప్రముఖ నవలా రచయిత, సాహితీ విమర్శకులు సాగర్ శ్రీరామ కవచం, విశిష్ట అతిథిగా ప్రముఖ కవి, విమర్శకులు టి.రాజారామ్, గౌరవ అతిథులుగా ప్రముఖ కవి, కథా రచయిత బా రహంతుల్లా, ట్రస్టు ఉపాధ్యక్షులు, ప్రముఖ విద్యావేత్త, రచయిత, అనువాదకులు డాక్టర్ పతికి రమేష్ నారాయణ హాజరవుతారు. ప్రముఖ కవి కథా రచయిత ఉప్పరపాటి వెంకటేషులు ఒంటరి తపస్వి పుస్తక సమీక్ష చేయనున్నారు. ఆత్మీయ అతిథులుగా ప్రముఖ సామాజిక వేత్త, రచయిత తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు సాకే శ్రీహరిమూర్తి సభకు విచ్చేశారు. శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య కొండ్రా సుధాకర్‌బాబు, ఉద్దీపన గీతంతో పుస్తకావిష్కరణ సభ ప్రారంభించనున్నారు. ఎస్కేయూ తెలుగు శాఖ బోధన సహాయకులు, యువకవి డా.ఎ.నాగేంద్ర సభ కు ఆహ్వానం పలుకుతారని, సీనియర్ కవి, విశ్రాంత ప్రదానోపాధ్యాయులు షేక్ రియాజుద్దీన్ వందన సమ ర్పణ చేస్తారు. జిల్లాలో నికవులు, రచయితలు, సాహి త్యా భిమానులు సభకు హాజరై జయ ప్రదం చేయాలని గంగిరెడ్డి అశ్వర్థరెడ్డి కోరారు.



గంగిరెడ్డి అశ్వర్థరెడ్డి

## వరద బాధితులకు అన్నం, నీటి పాకెట్ల సాయం

అనంతపురం అర్బన్, అక్టోబర్ 14 ప్రభాతవార్త

మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ చౌదరి జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, మాజీ డిప్యూటీ మేయర్ సాకే గంపన్న ఆధ్వర్యంలో ఆజాద్‌నగర్‌లో వరద బాధితులకు ఆహార పొట్లాలు, మంచీటి పాకట్లెను, బిస్కె ట్లను ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, జిల్లా అధికార ప్రతినిధులు సరి పూటి రమణ, నారాయణ స్వామియాదవ్, నగర అధ్యక్షులు మారుతి కుమార్‌గౌడ్, నగర మహిళా అధ్యక్షురాలు విజ యశ్రీరెడ్డి, రాష్ట్ర బిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీధర్, టియన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణ, రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి తేజస్విని, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి ముక్తియార్, డివిజన్ అధ్యక్షులు గుజ్జల రవి, శ్రీనివాసులుచౌదరి నగర టిఎంటియుసి అధ్యక్షులు పూల బాషా, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణమూర్తి, నాయకులు మేదర చంద్ర, సరిపూటి శ్రీకాంత్, నాగరాజునా యుడు, కుళ్లాయప్ప, బోయ శీన, వెంకట లక్ష్మి, కాకర్ల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు, ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ.. బాధితులను వెంటనే నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలి, నష్టపోయిన ప్రతి కుటుంబానికి నష్ట పరిహారం అందజేసి ఆదుకోవాలని తక్షణ సాయంగా 30వేలు ఇవ్వాలని, ఇల్లు దెబ్బ తిన్న వారికి తిగిరి ఆ ఇళ్లను పు నర్‌నిర్మాణం చేసివ్వాలని అన్నా రు. తెలుగు దేశం పార్టీ ప్రజల పక్షాన ఉంటుందని, ఏ ఆపద సంభవించినా ఆదుకోవడంలో ముందు ఉంటుందని అన్నారు.



సాయం చేస్తున్న టీడీపీ నేతలు

## అంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్మచక్ర పరివర్తనా దినం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 14 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కటిక జయరాం, ప్రధాన కార్యదర్శి సి.పాల్ అధ్యక్షతన ధర్మచక్రం పరివర్తనా దినాన్ని అనంతపురం ఎస్సీ హాస్టల్ 2లో ఘనంగా నిర్వహించారు. బుద్దుని, అంబేద్కర్‌చిత్రపటాలకు పూలమాలలు వేసి బౌద్ద మత స్ఫూర్తిని కొని యాడారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి ఎస్‌టి శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. అంబే ద్కర్ 1956 అక్టోబర్ 14వ తేది పూణే సభలో ఒక్కరినైనా మనిషజగా గుర్తించని మతంలో నేను ఉండను, నా అనుచరులతో, నా దళితులతో మహా సభలో బౌద్ధమత స్వీకారం చేస్తానని అంబేద్కర్ ప్రకటించారన్నారు. అనంతపురం జిల్లా అధ్యక్షులు కటిక జయరాం మాట్లాడుతూ.. డాక్టర్ బీమ్‌రావు అంబేద్కర్ 1956 అక్టోబర్ 14న నాగ్ పూర్‌లో బౌద్దం స్వీకరించారని, అది జరిగి ఇప్పిటికీ 66 ఏళ్లు అయిందన్నారు. అనంతరం సిఎ పాల్ మాట్లాడుతూ.. అంబేద్కర్ బుద్ద భగవానుడు చెప్పిన పది నీతి సూత్రాల్ని అను సరించడానికి, అన్ని జంతువుల పట్ల కరుణతో వ్యవహరించా రన్నారు. ఈ కార్యక్రమంలో రజనీకాంత్, బాబూరావు, ఆంజినేయులు, గోపాల్, నరేష్ కుమార్, నాగన్న, జయసింహా తదితరులు పాల్గొన్నారు.



ధర్మచక్ర పరివర్తన దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

## పత్తి పొలాలను పరిశీలించిన డిఏఓ చంద్రనాయక్

పామిడి,

అక్టోబర్ 14 ప్రభాతవార్త

జిల్లా వ్యవసాయ అధికారి చంద్రానాయక్ శుక్రవారం మండల పరిదిలోని నీలూరు గ్రామంలో పర్యటించి పత్తి పొలాలను పరిశీలించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు కాయలు కుల్లి పోతున్నాయని రైతులు జిల్లా వ్యవసాయ అధికారి చంద్రానాయక్ దృష్టికి తీసుకు వెళ్ళగా స్పందించిన ఆయన ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్తామని తెలియ జేశారు. సాగు చేసిన పత్తి పంటలో మంచి దిగుబడులను సాధించటానికి అనుసరించాల్సిన విధానాలపై రైతులకు పలు సూచనలు చేశారు. పిఎం కిసాన్ సమ్మాన్ పథకానికి రైతులు ఈ-కేవైసీ చేయించుకుని పెండింగ్‌లో ఉన్నటువంటి పంటల భీమా, ఇన్పుట్ సబ్సీడీని పొందాలని కోరారు. రైతుల సమస్యలపై తక్షణం స్పందించి వాటికి పరిష్కారం చూపిస్తూనే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు వారికి అందేలా తగు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం వివిధ శాఖల పనితీరుపై ఏఎబి చైరె మన్ అశ్వర్థరెడ్డి వద్ద ఆరా తీశారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికా రిణి లీనా వసుంధర, ఏఈఓ శ్రీనివాసరావు, రైతులు రాఘవ, హరినాథ్‌రె డ్డి, ధర్మేంద్రరెడ్డి, నారాయణస్వామి, ఆదినారాయణ, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి చంద్రానాయక్

### విభిన్న ప్రతిభా వంతులు త్రి చక్ర వాహనాలకు దరఖాస్తు చేసుకోండి

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 14 ప్రభాతవార్త

విభిన్న ప్రతిభా వంతులు త్రి చక్ర వాహనాలకు దరఖాస్తు చేసుకోవాలని విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్దుల సహాయ సంస్థ సహాయ సంచాలకులు ఒక ప్రకటన ద్వారా కోరారు. నియోజకవర్గానికి 10 చొప్పున వాహనాలను మంజూరు చేస్తారని, ఇందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తు న్నట్లు అందులో పేర్కొన్నారు. ఇతర వివరాలకు 9866782326లో సంప్రదించాలన్నారు.

### జగనన్న విద్యా దీవెన, వసతి దీవెనకు దరఖాస్తు నమోదు ప్రక్రియ ప్రారంభం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 14 ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము పాలిటెక్నిక్, ఐటిఐ, డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేషన్ వాటి తత్సమాన కోర్సులు చదువుతున్న అర్హులైన విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవన పథకం కింద పూర్తి కళశాల ఫీజు, ఉపకార వేతనములు అందిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రెన్యూవల్, ప్రెష్ విద్యార్థులకు సంబంధించి దరఖాస్తు నమోదు ప్రక్రియకు సంబంధించి కళాశాల ప్రిన్సిపాల్ జ్ఞానభూమి లాగిన్‌లో అవసరమైన సేవలు కల్పించడము జరిగింది. రెన్యూవల్ విద్యార్థుల దరఖాస్తు నమోదు ప్రక్రియ ఈ నెల 20వ తేదిలోపు, ఫ్రెష్ విద్యార్థుల దరఖాస్తు నమోదు ప్రక్రియ ఈ నెల 30వ తేది లోపు పూర్తి చేయవలెను. ఈ విషయంలో అర్హులైన ఏ ఒక్క విద్యార్థి కూడా నష్టపోకుండా చూడాలని కళాశాలల ప్రిన్సిపాల్‌ను జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమం, సాధికారత అధికారి వై.విశ్వమోహన్‌రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

### 18న ఎస్ఆర్ఆర్ అండ్ సివి ఆర్ కళాశాలలో మెగా జాబ్ మేళా

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 14 ప్రభాతవార్త


జవహర్ నాలెడ్జ్ కేంద్రం మానిటరింగ్ సెల్, కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో లాజిస్టిక్ స్కిల్స్ కౌన్సిల్ వారి సహకారంతో విజయవాడలోని ఎస్ఎస్ఆర్, సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అక్టోబర్ 18న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఏసిఆర్ దివాకర్‌రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఇతర వివరాలకు 9381295882 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

## వరద బాధితులకు అండగా మాజీ జెడ్పీటిసి వేణుగోపాల్

అనంతపురం రూరల్,

అక్టోబర్14ప్రభాతవార్త:

అనంత జిల్లాలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీలోని కాలనీలు జల దిగ్బందంలో కురుకుపోయిన వరద బాధితులకు ప్రతి ఒక్క నాయకుడు అండగా ఉండాలని మాజీ మంత్రి పరిటాల సునీత, యువ నాయకుడు పరిటాల శ్రీరామ్ ఆదేశిం చడంతో వారి ఆదేశాల మేరకు అనంత రూరల్ మండలం మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్ అండగా నిలిచి తన స్వంత ఖర్చులతో కక్కల పల్లి కాలనీ పంచాయితీలోని వరద బాధితుకు స్థానిక నాయకులు,మండల నాయకులతో కలసి అన్నదాన కార్యక్రమం నిర్వహించి అన్నం,వాటర్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వితత్తుల సమయంలో అనేక సమస్యలను ఎదుర్కోంటున్న ప్రజలకు అండగా నిలవడం మానవుల నైజమని అందులో బాగంగానే నేడు కక్కలపల్లి కాలనీలోని వరద బాధితులకు అన్నదానం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకు లు,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వరదబాధితులకు అన్నదానం చేస్తున్న టిడిపి నాయకులు తదితరులు

## గత నాలుగు రోజులుగా వరద నీటితో ఇబ్బంది పడుతున్న హనుమాన్ కాలనీ - యువజన కాలనీ వాసులను పరిస్థితి చూసి చలించిపోయిన టీడీపీ నాయకులు

అనంతపురం అర్బన్,

అక్టోబర్ 14 ప్రభాతవార్త

అనంతపురంలో నాల్గవ రోజు నీట మునిగిన యువజన కాలనీ, హనుమాన్ నగర్‌లో 1500 మందికి భోజనము, మంచి నీరు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకులు జెఎల్ మురళీ సహకారంతో పంపినీ చేయడం జరిగింది. అనంతపురం నగరంలోని యువ జన కాలనీ, హనుమాన్ నగర్‌లో నీట మునిగిన ఇల్లు ఇల్లు తిరిగి వారికి సుమారు 1500 మంది భోజనము, తాగునీరు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు అయి నటువంటి బుగ్గయ్యచౌదరి, జెఎల్ మురళీధర్, వడ్డేమని, వెంకటాద్రి వెంకటేష్, డిష్ ప్రకాష్, రాజీవ్ కాలనీకి చెందిన అనంతపురం పార్లమెంట్ మైనార్టీ కార్యదర్శి వైఎస్ జిలాన్‌బాషా, ప్రభాకర్‌రెడ్డి, కేశవ, రాయల్ సునీల్, అనిల్‌నాయుడు, స్వామి, గంగాద్రితోపాటు, వడ్డే వాణి, రమాదేవి, సూర్జహాన్, ఫక్రుబి, చంద్రమ్మ, ఉమా, మహేష్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



సహాయం చేస్తున్న టీడీపీ నాయకులు

### వరద బాధితులందరికి ప్రభుత్వ ఆర్థిక సహాయంను అందిస్తాం, - సర్పంచ్ సుగాలీ పద్మావతి

అనంతపురం రూరల్,

అక్టోబర్14ప్రభాతవార్త:

అనంత జిల్లాలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు అనంత రూరల్ మండలం రుద్రం పేట గ్రామంలోని అనేక కాలనీలు జలదిగ్బందంలో కురు కుపోయి అక్కడ నివసించే ప్రజ లందరు తీవ్రంగా నష్టపో వడం జరిగిందని పంచాయి తీలోని మోటరోదయ కాలనీ,విశ్వ శాంతి నగర్‌తో పాటు మరి కొన్ని కాలనీలలోతో పాటు నష్టపోయి వరద బాధితులందరికిఅండగా నిలిచి రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అందించే ఆర్థిక సహాయం అందజే స్తామని గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి తెలిపారు.ఈ సందర్బంగా ఈ ఆమె మాట్లాడుతూ అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి వర్షం వలన కాలనీలోకి నీరు చేరి ఇబ్బందులు ఎదుర్కోని నష్టపోయిన ప్రతి ఒక్కరిని గురించి ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుని బాధితుల ందరికి సహాయంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 25 కేజీ బియ్యం, 1కేజీ కందిబెళ్లు,1కేజీ పామాయిల్ ప్యాకెట్,1కేజీ ఉల్లిగడ్డలు,1కేజీ ఉర్లగడ్డలతో పాటు దుస్తుల కొరకు రూ1800,సామాగ్రీ కొరకు రూ2వేలు అందించడం జరుగుతుంది పై తెలిపిన సహాయం బాధితులందరి అందించే విధంగా కృషి చేయాలని ఆదేశించడంతో ఆయన ఆదేశాల మేరకు వర్షం నీరు చేరిన కాలనీ లో పర్యటించి బాధితులను గుర్తించి వారికి ఎంత నష్టం వాటిలిందొ వివరా లు సేకరించడం జరుగుతుందన్నారు. వర్షం వలన నష్టపోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయంను అందించి న్యాయం చేస్తామన్నారు.




వరదబాధితుల వివరాలు సేకరిస్తున్న సర్పంచ్ సుగాలి పద్మావతి,అధికారులు

### వివాహ వేడుకల్లో పాల్గొన్న బొమ్మనశ్రీరామిరెడ్డి

శింగనమల,

అక్టోబర్ 14 ప్రభాతవార్త

ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి డ్రైవర్ కుళ్లాయప్ప కుమార్తె వివా హానికి శుక్రవారం సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీ రామిరెడ్డి హాజరైన నూతన వధువ రులను ఆశీర్వదించారు. ఆయన వెంట వైఎస్ఆర్ సిపి నాయకులు తరిమెల భాస్కర్‌రెడ్డి, మండల కన్వీనర్ నగేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



నూతన వధువరులను శీర్వదిస్తున్న దృశ్యం

## శ్రీసత్యసాయి జిల్లాలో భారీ వర్షాలు

**( మొదటి పేజీ తరువాయి )** కేంద్రంలో వర్షాలు పడకపోవడంతో వరద ఉధృతి తగ్గిపోయింది. శివారు కాలనీల్లో వరద పరిస్థితి నీటి నిలువల పరిస్థితి తగ్గిపోతూ వచ్చింది. ఈ నేపథ్యంలో పునరావాస కేంద్రాల్లో ఉన్న జనాలు శివారు కాలనీల్లోని తమ ఇళ్లకు చేరుకునేందుకు యత్నించారు. నిత్యవసర వస్తువులు పూర్తిగా నీటితో తడచిపోవడం, ఇళ్ళంతా బురదతో నిండిపోవడంతో వాటిని శుభ్రంచేసుకునేందుకు కాలనీ ప్రజలు యత్నించారు. ఈ నేపథ్యంలో శివారు కాలనీల ప్రజలను అన్ని విధాల ఆదుకునేందుకు అధికారులతో పాటు వివిధ రాజకీయ పార్టీలు, స్వచ్ఛంధం సంస్థలు చేయూతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## మీరు పక్షపాతం సృష్టిస్తే ..మేము అన్నదానం చేస్తాం

### రాప్తాడులో ప్రతి సోమవారం అన్నా క్యాటింట్‌లో ఉచిత భోజనం - ప్రభుత్వ కళ్లు తెరిచి అన్నా క్యాంటిన్లు తెరవాలి - మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ డిమాండ్



అన్నా క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత, శ్రీరామ్‌లు

రాప్తాడు, అక్టోబర్ 14 ప్రభాతవార్త

. పేద ప్రజలను ఇబ్బంది పెడుతూ, విధ్వంసం సృష్టిస్తున్నది వైసీపీ ప్రభుత్వమేననీ. అదే ప్రజలకు, పేదలకు అన్నదానం చేసి కళ్లు తెరిపిస్తామని మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్‌లు పేర్కొన్నారు. అన్న క్యాంటీన్లు తెరవాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ చేస్తున్న కార్యక్రమాలలో భాగంగా రాప్తాడులో అన్నా క్యాంటీన్ పేరుతో అన్నదాన కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రాప్తాడు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన నాయకులతో కలిసి ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టా మన్నారు. ఆటో నగర్‌లో ఉన్నటువంటి మెకానిక్‌లు, వాహనాల డ్రైవర్లు, కార్మికులందరికి ఉచితంగా భోజనం అందించడంతోపాటు పరిటాల శ్రీరామ్ మాజీ మంత్రి పరిటాల సునీతమ్మలు వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్బంగా మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో పేదలకు ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్లను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. అప్పట్లో మూడు పూటలా నామ మాత్రపు ధరతో భోజనం అందించినట్లు గుర్తు చేశారు. చాలా మంది పేదలకు ఆకలి తీర్చిన ఈ క్యాంటీన్లను వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత కొన్ని కూల్చివేసి మరికొన్ని మూతవేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి అన్న క్యాంటీన్లు అనే పేరు ఇష్టం లేకపోతే.. జగన్ క్యాంటీన్లో, వైసీపీ క్యాం టీన్ల గానో పెట్టుకోవచ్చు.. కానీ పేద వాడి ఆకలి మీద కొట్టడం ఏంటని ప్రశ్నించారు. చివరు చంద్రబాబు కుప్పంలో అన్న క్యాంటీన్ ప్రారంభిం చేందుకు వెళ్తే అక్కడ కూడా విధ్వ సం సృష్టించారని మండి పడ్డారు. ప్రభుత్వం కళ్లు తెరిపేంచేదుకే రాప్తాడు నియోజకవర్గం మండల కేంద్రంలో ప్రతి సోమవారం వివిధ పనుల నిమిత్తం వచ్చే వారికి ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నామన్నారు. ప్రభుత్వం కళ్లు తెరచి అన్న క్యాంటీన్లు తెరవాలని డిమాండ్ చేశారు.

## నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయండి

### - ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత

అనంతపురం సిటీ,

అక్టోబర్ 14 ప్రభాతవార్త

ఎడిసిసి బ్యాంకు బ్రాంచు మేనేజర్లు తమ బ్రాంచుల పరిధిలో నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత సూచించారు. ఏడిసిసి బ్యాంకు ప్రధాన కార్యాలయంలో కొత్త చెరువు, పుట్టపర్తి, పెనుకొండ, అనంతపురం, రామ్‌నగర్ బ్రాంచ్ మేనేజర్లు, సిబ్బందితో ప్రతి శుక్రవారం ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సిబ్బంది పనితీరును మెరుగు పరుచుకోవాలని ఏడిసిసి బ్యాంకు ద్వారా అందిస్తున్న సేవలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అదే విధంగా నిరర్థక ఆస్తులను దక్కించుకోవాలని, పాత బకాయిలను వసూలు చేయాలని సూచించారు. దీంతోపాటు ఏడిసిసి ద్వారా అందిస్తున్న వడ్డీ రేట్లను ఖాతాదారులకు వివరించి డిపాజిట్లు ఉంచడంతోపాటు బంగారు రుణాలపై ఉన్న సౌలభ్యాన్ని రైతులకు వివరించాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈఓ రాంప్రసాద్, ఏసీఎం సుఖ్‌దేవ్‌బాబు, సురేఖరాణిలతోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత

## :పర్యవరణ పరిరక్షణలో మొక్కల పాత్ర ఎంతో కీలకం

### - జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్

అనంతపురం సిటీ,

అక్టోబర్ 14 ప్రభాతవార్త

పర్యవరణ పరిరక్షణకు మొక్కలు ఎంతో దోహదపడుతాయని జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్ పేర్కొన్నారు. జెఎన్‌టియు ప్రాంగణంలో గురువారం ఐకాన్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన గోగ్రీన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. శిల్పా హాస్టల్ వద్ద మొక్కలను నాటే కార్యక్రమంలో సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెఎన్‌టియు ఆడిటోరియంలో పర్యవరణ పరిరక్షణ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొక్కలునాటడం ద్వారా భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా టైటాన్ కంపెనీ ప్రతినిధులు పర్యవరణ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అభినందించారు. టైటాన్ కంపెనీ దక్షిణ భారత విభాగాధిపతి రేవతి రంగన్ మాట్లాడుతూ.. టాటాగ్రూప్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా లక్ష మొక్కలు పెంచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. పర్యవరణ పరిరక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ శశిధర్, ప్రిన్సిపాల్ సుజాత, వైస్ ప్రిన్సిపాల్ భవానితోపాటు టైటాన్ కంపెనీ ప్రతినిధులు, జెఎన్‌టియు అధ్యాపకులు పాల్గొన్నారు.



మొక్కలునాటుతున్న జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్

## 5వ రోజు కొనసాగిన టీడీపీ సేవా కార్యక్రమాలు

**- 3,500 మందికి భోజన, నీటి పంపిణీ**

**- వరద బాధితులకు 10 లక్షల నష్ట పరిహారంచెల్లించాలని డిమాండ్**

అనంతపురం అర్బన్,

అక్టోబర్ 14 ప్రభాతవార్త

అనంతనగరంలో వరద ఉధృతికి ఇబ్బందులు పడుతున్న బాధిత ప్రజలకు టీడీపీ నాయకులు అండగా నిలిచారు. అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి ఆదేశాల మేరకు ఆ పార్టీ నాయకులు దళవాయి వెంకటనారాయణ, దళవాయి పెద్ద మారెప్ప, సిమెంట్ పోలనన, వెంకటరమణ, బోర్‌వెల్ అసోషియేషన్ ఐదవ రోజు 3500 మందికి భోజనం మంచినీటిని అందిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ఐదు రోజులుగా వరదల వల్ల అనంత నగర ప్రజలు ఇబ్బంది పడుతుంటే ముఖ్యమంత్రి కనీసం మా ట్లాడకపోవడం, పర్యటించకపోవడం బాధాకరమన్నారు. కుటుంబానికి 2వే లు ఇచ్చి చేతులు దులుపుకు నిప్రయత్నం చేస్తన్నారని మండి పడ్డారు. ప్రతి కుటుంఆనికి 25 కేజీల బియ్యం, నాలుగు జతల బట్టలు, ఇల్లు కోల్పో యిన వారికి ఐదు లక్షల నుంచి 10 లక్షల వరకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. 47వ డివిజన్ ఇంచార్జ్ రమాదేవి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



అన్నం వడ్డిస్తున్న టీడీపీ నాయకులు

## పంట నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ఆదుకోవాలి

### - పి జలాలపురం గ్రామ సర్పంచు తరిమెల రాజమోహన్‌రెడ్డి

శింగనమల,

అక్టోబర్ 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని పెద్ద జలాలపురం గ్రామ పంచాయితీలో అకాల వర్షాలకు పంట దెబ్బ తిన్న ప్రతి రైతును ప్రభు త్వం ఆదుకోవాలని గ్రామ సర్పంచు తరిమెల రాజమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన పంచాయితీ పరిదిలోని వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను తోటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. జిల్లా కేంద్రంలో అధిక వర్షాలు కురిసి శింగనమల చెరువు మరువ పారడంతో పంట పొలాలు పూర్తిగా మునిగిపోయాయన్నారు. వెంటనే వ్యవ సాయ అధికారులు పంట నష్టపోయిన వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వెంకట రమణ, విహెచ్ఎ పవన్‌కుమార్, విఆర్ఏ లచ్చన్న, రైతులు పాల్గొన్నారు.



పంటలను పరిశీలిస్తున్న రాజమోహన్‌రెడ్డి

## రెండవ మెడికల్ ఆఫీసర్‌గా శంకర్ నాయక్

శింగనమల,

అక్టోబర్ 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల ప్రాథమిక హెల్త్ సెంటర్‌లో శుక్రవారం రెండవ మెడికల్ ఆఫీసర్‌గా శివశంకర్ నాయక్ బాధ్యతలు స్వీకరించారు. డాక్టర్ ఫిర్దోస్ బేగం ఆయనకు బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శివప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



డా.ఫిర్దోస్‌బేగం నుంచి బాధ్యతలు స్వీకరిస్తున్న దృశ్యం

## టీడీపీ నాయకున్ని పరామర్శించిన బండారు శ్రావణిశ్రీ

గార్లదిన్నె,

అక్టోబర్ 14 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని ఇల్లూరు గ్రామానికి చెందిన వడ్డెర సాధికారిక సమితి జిల్లా అధ్యక్షు డు వడ్డే వన్నూరు ఆనారోగ్యంతో బాధపడుతూ అనంతపురం ప్రైవే ట్ ఆసుపత్రిలో చికత్స పొందుతున్నటువంటి విషయం తెలుసుకున్న శింగన మల నయోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జ్ అండారు శ్రావణిశ్రీ ఆసుపత్రికి వెళ్లి వడ్డే వన్నూ రును పరామర్శిస్తూ వారి కుటుంబ సభ్యులకు అధైర్య పడకండి అండగా ఉంటామని తెలియజేస్తూ పరామర్శించారు. ఈ కార్యక్రమంలోనియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు తదితరులుపాల్గొన్నారు.



టీడీపీ నాయకున్ని పరామర్శిస్తున్న బండారు శ్రావణిశ్రీ

## మృతి చెందిన టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

గార్లదినె న్న,

అక్టోబర్ 14 ప్రభాతవార్త

గార్లదిన్నె మండలం మర్తాడు గ్రామ కమిటీ అధ్యక్షులు బోయ ఉలేప్ప పాము కాటుకు గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న శింగనమల నియోజకవర్గం ద్వి సభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, మాజీ ఎంపిపి ముంటిమడుగు శ్రీనివాసరెడ్డి, 10 వేల రూపాయలు, టీడీపీ బిసి సెల్ జిల్లా అధ్యక్షులు ఆవులకృష్ణయ్య 5వేలు అందజేసి వారి కుటుంబానికి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గేట్ కృష్ణారెడ్డి, పాండు, గోసుల సుబ్బయ్య, మాజీ మండల కన్వీనర్ వెంకటేష్, ఆవుల సురేష్, మర్తాడు గ్రామం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న ముంటిమడుగు కేశవరెడ్డి

## రైతులకు మరో అవకాశం

శింగనమల, అక్టోబర్ 14 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా పంట సాగు చేస్తున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించిందని, ప్రతి ఒక్కరూ నేడు ఈక్రాప్, ఇకెవైసి పూర్తి చేసుకోవాలని ఆమె పేర్కొ న్నారు. శుక్రవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ అక్టోబర్ 12వ తేదికి ముగిసిన ఇకెవైసి సమయాన్ని ప్రభుత్వం మరో రెండురోజులు పొడిగించిందని, ఇంకా ఎవరైనా మిగలి ఉంటే చేయించు కోవాలని, సం బంధిత రైతు భరోసా కేంద్రానికి వచ్చి వేలి ముద్రలు వేయడం ద్వారా లేదా ఓటిపి ద్వారా ఇకెవైసి పూర్తి చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



ఏఓ చిన్నమ్మ

## 2014 లో టిడిపి జెండాను ఎగరవేయడమే లక్ష్యం

### - పట్ట భద్రుల ఎన్నికల్లో సత్తాచాటాలి - మండలాల నాయకులతో సమావేశమైన మాజీ మంత్రి పరిటాల సునీత

రాప్తాడు,

అక్టోబర్ 14 ప్రభాతవార్త)

2014 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు పని చేయాలని ఇందు కోసం ఇప్పటి నుంచే ప్రణాళికలు చేయాలని మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్‌లు పిలుపు నిచ్చారు. రాప్తాతడు నియోజక వర్గంలోని ఆత్మకూరు అనంతపురం రూరల్ రాప్తాడు మండలాలకు చెందిన నాయకులతో రాప్తాడు తేదేపా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి మండలంలోని క్లస్టర్ యూనిట్ ఇంచార్జ్లు, కన్వీనర్లు, ఇతర విభాగాల పార్టీ నాయకులు హాజరయ్యారు. ప్రస్తుతం మనం ముందు రాయలసీమ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికకు సమాయత్తం కావాలని సూచించారు. పార్టీ సూచించిన రాంగోపాల్‌రెడ్డి విజయంపై దృష్టి సారించాలని సూచించారు. ఇందులో భాగంగా పట్టభద్రుల చేత ఓటు నమోదు చేయించే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ ఎన్నికల్లో విజయం ద్వారా 2014 లో మన పార్టీ విజయానికి నాంది పలకాలని సూచించారు. బూత్ లెవల్లో ఓటర్ల నమోదు పార్టీ సానుభూతిపరుల ఓట్ల తొలగిస్తున్న అంశాల గురించి దృషి సారించాలన్నారు. ఎన్నికలకు ఇక ఎంత సమయం లేదని ఇప్పటికే చాలా మంది దీనిఒపై నిర్లక్ష్యంగా ఉన్నారని ఇక మీద యాక్టివ్‌గా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. మరో వైపు ఓట్లు తొలగింపు పై ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లాని సూచించారు. దొంగ ఓట్లు చేర్చే వారి మీద నిఘా ఉంచాలని తెలిపారు. ఇక నుంచి నియోజకవర్గంలో పార్టీ జెండా ఎగిరే వరకు శ్రమించకూడదని పిలుపు నిచ్చారు.



మాట్లాడుతున్న పరిటా సునీత

## అట్టహాసంగా వడ్ల రామ జన్మదిన వేడుకలు

గార్లదిన్నె,

అక్టోబర్ 14 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచు వడ్ల సుంకన్న కుమారుడు వడ్ల రాము పుట్టిన రోజు వేడుకలను వారి మిత్ర బృందం అభిమానులు కల్లూరు గ్రామంలో అట్టహాసంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్లూరు గ్రామంతోఆపటు ఇతర ప్రాంతాల నుంచి వాల్మీకి కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వారి మిత్రుడను ఆశీర్వదిస్తూ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలను భవిష్యత్తులో మరెన్నో జరుపుకోవాలని అష్టఐశ్వర్యాలు భవిష్యత్తులో మంచి ఉన్నత పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు, వారిమిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.



వడ్ల రాముకు కేక్ తినిపిస్తున్న దృశ్యం

## వరద బాధితులకు ఆహార పొట్లాల పంపిణీ

అనంతపురం,

అక్టోబర్ 14 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురంనగర శివారులోని గౌరవ గార్డెన్, శాంతినర్‌లో వరద బాధితులకు టిడిపినేత జెసి పవన్ కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు జెసి మద్దతుదారులు శుక్రవారం ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొమ్మా రాజశేఖర్‌రెడ్డి, గోనుంట్ల వేణుగోపాల్, భూమిరెడ్డి కృష్ణారెడ్డి, యోగా నందరెడ్డి, జనాశ్రీకాంత్, మహేష్, పాటిల్ కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆహార పొట్లాలను అందజేస్తున్న టీడీపీ నేతలు

